ఘనంగా వైసీపీ నేత మామిడి శ్రీకాంత్ జన్మదిన వేడుకలు

ఆసుపత్రిలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ

విశాలాంధ్ర - కొత్తూరు : వైసీపీ నేత, రాష్ట్ర తూర్పు కాపు కార్పొరేషన్ మాజీ చైర్మన్ మామిడి శ్రీకాంత్ పుట్టినరోజు వేడుకలు కొత్తూరులో అయన అనుచరులు, పార్టీ శ్రేణులు గురువారం ఘనంగా నిర్వహించారు. స్థానిక ప్రభుత్వ సామజిక ఆసుపత్రిలో రోగులకు వండ్లు, రొట్టెలు పంపిణీ చేసారు. పార్టీకి ప్రస్తుతానికి అధికారం లేక పోయినా ఇక్కడ పార్టీ శ్రేణులకు వైసీపీ నేత శ్రీకాంత్ అండగా ఉంటున్నారు. కాగా

ఈ పుట్టినరోజు వేడుకల్లో వైసీపీ కొత్తూరు నాయుకులు పిన్నింటి రామారావు, భూర్లే శ్రీనివాస్‌రావు యడ్ల గోవిందా రావు, జద్దు రామకృష్ణ, సింహాద్రి శ్రీను తదితరులున్నారు.

గిరిజన ప్రాంతాలను అభివృద్ధి చేయడంలో పాలకుల నిర్లక్ష్యం : సీపీఐ

విశాలాంధ్ర - హిరమండలం : గిరిజన గ్రామాలను అభివృద్ధి చేయడంలో పాలకులు నిర్లక్ష్యం వహిస్తున్నారని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కొన్న శ్రీనివాస్, బొత్స సంతోష్ అన్నారు. గురువారం మండలం లోని మర్రిగూడ పంచాయతీ బొండిగూడ గ్రామం లో ఉన్న గిరిజనుల పడుతున్న కష్టాలను వారితో మాట్లాడి తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ సుమారు 50 సంవత్సరాలు పైగా నివాస ముంటున్న గిరిజనులకు కనీస మౌలిక వసతులు కల్పించడంలో ప్రభుత్వ అధికారులు నిర్లక్ష్యం వహించారని ఆవేదన చెందారు. కనీసం ఈ గ్రామానికి రోడ్డు కూడా లేని పరిస్థితుల్లో గిరిజనులు అనారోగ్యం పాలై నప్పుడు కూడా వాహనాల మీద వెళ్లడానికి వీలు లేకుండా ఇబ్బంది కరమైన పరిస్థితుల్లో ఉన్నారని, అప్పుడప్పుడు కొండ చరియలు విరిగిపడి రాకపోకలకు ఇబ్బందిగా ఉందని అన్నారు. గ్రామానికి సరైన రోడ్లు, మరుగుదొడ్లు లేక ఇక్కడుంటున్న గిరిజన ప్రజలు తీవ్ర ఇబ్బందుల్లో వారి జీవితాన్ని కొనసాగిస్తున్నారని, పాలకులు ఓట్లు వేసే టైంలోనే వచ్చి ఓట్లు వేసిన తర్వాత మా గ్రామం ఎలా ఉందో ఏమైపోతుందో అని ఒక్కరు కూడా వచ్చి చూసే పరిస్థితి లేదని ఎక్కడుంటున్న గిరిజనులు ఆవేదన చెందుతున్నారని అన్నారు. ప్రభుత్వ అధికారులకు పలు దఫాలుగా అడిగినప్పటికీ మీకు రోడ్డు మంజూరు అయిందని చెప్తున్నారు కానీ సంవత్సరాల గడుస్తున్నప్పటికీ కూడా రోడ్డు వేసే పరిస్థితి లేదని, ప్రభుత్వ అధికారులు మా గ్రామం వద్దకు వచ్చి మా పరిస్థితి ఎలా ఉందో తెలుసుకొని మా గ్రామానికి సరైన రోడ్డు, మౌలిక వసతులు కల్పించాలని అక్కడ ఉంటున్న గిరిజనులు కోరుతున్నారని కొన్న శ్రీనివాస్, సంతోష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజేష్, మహేశ్వరీ, రాజారావు, గోపి గిరిజనులు పాల్గొన్నారు.

11 మంది అధికారులకు కలెక్టర్ మెమోలు జారీ

విశాలాంధ్ర - మందస : మందస తహసిల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్‌కు 11 మంది మండల శాఖ అధికారులు గైర్హాజరయ్యారు. ఈ విషయాన్ని విశాలాంధ్రలో అధికారులు డుమ్మా శీర్షికన ప్రచురణ కావడంతో జిల్లా కలెక్టర్ స్పందించారు. ప్రతి సోమవారం మందస తహసిల్దార్ కార్యాలయంలో ప్రభుత్వం నిర్వహిస్తున్న గ్రీవెన్స్‌కు జిల్లా కలెక్టర్ నిర్వహిస్తున్న వీడియో కాన్ఫరెన్స్‌కు పూర్తిగా హాజరుకాని అధికారులకు మెమోలు జారీ చేసి వారి నుంచి వివరణ కావాలని జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మందస మండలంలోని వివిధ శాఖలకు చెందిన 11 మంది అధికారులకు మెమోలు జారీ చేసారని వారి నుంచి వివరణ కోరడం జరిగిందని డిప్యూటీ తహసిల్దార్ ఆర్. రామకృష్ణ తెలిపారు

సీతారాం మృతి ఉద్యమాలకు తీరని లోటు

విశాలాంధ్ర - మందస : మండలం గొల్లలపాళెం గ్రామానికి చెందిన ప్రజా ఉద్యమ నాయకుడు, ఉత్తరాంధ్ర జనశక్తి పార్టీ నాయకుడు, ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం సభ్యుడైన కామ్రేడ్ నర్తు సీతారాం సిపిఐ ఎంఎల్ లిమిటేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి తామాడ సన్యాసిరావు, బత్తిన లక్ష్మణ్‌లు అన్నారు. గురువారం గొల్లలపాలెంలో కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2018 సం,,ఉద్దానం ప్రాంతంలోని కిడ్నీ సమస్యలు పరిష్కరించాలని 200 పడకల కిడ్నీ ఆసుపత్రి,డయాలసిస్ సెంటర్‌లు నిర్మించాలని హరిపురంలో యూ.డి.ఎఫ్ సభ్యులు చేపట్టిన నిరసన కార్యక్రమంలో కామ్రేడ్ సీతారాం పాల్గొన్నారని గుర్తు చేశారు. నర్తు సీతారాం సహచరుడు సిపిఐ ఎమ్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ తామడ సన్యాసి రావు మాట్లాడుతూ చిన్న తనం నుంచే ప్రజా ఉద్యమాలకి ఆకర్షితులై జనశక్తి పార్టీలో చేరి రైతు ఉద్యమాలని ఉదృతం చేసే దిశగా అడుగులు వేశారని నమ్ముకున్న సిద్ధాంతం కోసం చివరి శ్వాస వరకు అదే పార్టీలో కొనసాగారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీపీఐ ఎమ్ లిబరేషన్ సభ్యుడు మద్దిల రామారావు,బాలిగాం పి.ఏ.సి.ఎస్ మాజీ చైర్మన్ సోర్ర ఢిల్లీశ్వరావు, జనశక్తి సభ్యుడు కోనేరు రమేష్, అమరుల బంధు మిత్రుల సంఘ సభ్యుడు గుంటు రామస్వామి, పలాస నియోజకవర్గ వైస్సార్సీపీ యువజన అధ్యక్షుడు దున్న హరిక్రిష్ణ,పులారి పాపారావు తదితరులు పాల్గొన్నారు.

విజన్ బిల్డింగ్ 1పై వెలుగు సిబ్బందికి శిక్షణ

విశాలాంధ్ర - హిరమండలం : విజన్ బిల్డింగ్ 1పై గురువారం హిర మండలం మండల వెలుగు కార్యాలయం లో వెలుగు సీసీ లకు, విఓఏలు సిఎఫ్‌లకు అకౌంటెంట్‌కీ ఎంఎం ఎస్ అధ్యక్షురాలు పి ప్రభావతి అధ్యక్షతన శిక్షణ కార్యక్రమం ప్రారంభించడం జరిగిందని ఎపిఎం వి.సాయి లక్ష్మి తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమం 3రోజులు ఉంటుందని మహిళలు పేదరిక నిర్మూలన ఆర్థికంగా బలోపేతం చేయడమే లక్ష్యం గా మన ప్రభుత్వం ప్రారంభించ బడిన పథకం అని గ్రామీణ ప్రాంతాల్లో మహిళ లు ఆర్థికంగా సాధికారిత స్వయం ఉపాధి అభివృద్ధి లక్ష్యలతో సమావేశాలు నిర్వహించడం పొదుపు క్రెడిట్ కార్యకలాపాలు వారి సమస్యలు చర్చలు జరపాలని అన్నారు. సీసీలు చిట్టీ బాబు సాహు, సుజాత, ఆసిరయ్య, విజయకుమారి, అప్పల స్వామి, అకౌంటెంట్ బేబీ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మామిడి శ్రీకాంత్ బర్త్ డే

విశాలాంధ్ర - హిరమండలం : రాష్ట్ర తూర్పు కాపు సంక్షేమ సంఘం అధ్యక్షులు, వైఎస్సార్సీపీ నాయకులు మామిడి శ్రీకాంత్ పుట్టినరోజును హిరమండలం సచివాలయ 2 ఎదురుగా ఉన్న ప్రేమ సాయి వృద్ధా శ్రమములో వైసీపీ కార్యకర్తలు ఘనంగా గురు వారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆశ్రమ వాసులకు పండ్లు పంపిణీ చేసి ఆశ్రమవాసులకు మధ్యాహ్నం ప్రత్యేక భోజనాలను ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమంలో పొదిలాపు శ్రీరాములు, గొర్లె మోహన్, వంగ పల్ల ఎర్రం నాయుడు, లుకలాపు రమణ, జెన్నీ శ్రీను వాకాడఆనంద్ రావు, జెన్నీ వెంకట్ రావు వాకాడచిన్నారావు పాల్గొన్నారు.

పుట్టుకొస్తున్న ఉద్యమాలు... ప్రజాస్వామ్య సంకెళ్లలో ప్రజలు

- ఉద్యమాలు ఎటువైపు వెళుతున్నాయి - ఉద్యమాలు ఎందుకు పుట్టుకొస్తాయి....?

విశాలాంధ్ర - సరుబుజ్జిలి : ఉద్యమాలు ప్రధానంగా సామాజిక, రాజకీయ అసమా నతలు, అన్యా యాలు, వ్యవస్థపై అసంతృప్తి, నిర్దిష్ట లక్ష్య సాధన ఆకాంక్షల నుండి పుట్టుకొస్తాయి. ఇవి ప్రజలలో జాతీయవాదం, హక్కుల కోసం పోరాడే స్ఫూర్తిని రేకెత్తించి, మార్పు కోరుకునే ఒక సామూహిక ప్రయత్నానికి దారితీస్తాయి. ఒక నిర్దిష్ట సామాజిక, రాజకీయ లక్ష్యాన్ని సాధించడం ప్రధాన ప్రేరణ అవుతుంది. ఒక్కో లక్ష్యం ఒక్కోరకమైన ప్రేరణ స్ఫూర్తిని వ్యక్తుల్లో తేజరిల్లే విధంగా ప్రేరేపిస్తుంది. జాతీయ వాద ఉద్యమాలు ప్రజలలో తమ దేశం, సంస్కృతి పట్ల బలమైన భావనలు పెరిగి, తమ హక్కుల కోసం పోరాడాలనే స్ఫూర్తిని కలిగిస్తాయి. వ్యవస్థలో పోరాడి స్ఫూర్తికి అడ్డుకంచి వేయకుండా ఉద్యమాలను స్వేచ్ఛాయుత వాతావరణంలో విడిచిపెట్టినట్లయితే నిర్దిష్ట లక్షల లేక కృత్రిమ ప్రేరణతో మొదలయ్యే ఉద్యమాలు నిర్జీవంగా మారిపోతాయి. ప్రభుత్వం రూపొందించే కఠినమైన ఆంక్షలు, వ్యవస్థ లేదా పాలన పట్ల విరక్తి, తిరుగుబాటు భావాలు రేకెత్తించి పరిస్థితులు, ఉద్యమాలు తీవ్ర స్థాయికి వెళ్లేందుకు దోహద పడతాయి. గతంలో దుగ్గిరాల గోపాలకృష్ణయ్య, గిడుగు రామమూర్తి, అంబేద్కర్ వంటి నాయకుల కృషి, ప్రజలను సంఘటితం చేసి ఉద్యమాలను ముందుకు నడిపించింది. ఆ నాయకులు నిస్వార్థ ప్రయోజనాలతో, ప్రజా వ్యతిరేక కార్యకలాపాలకు, నిర్మాణాత్మకమైన మార్పుల ద్వారా ప్రజా పరిపాలన వెలుగులో తెచ్చేందుకు, వర్గ విభేదాలను అదుపు చేసేందుకు దోహదపడ్డారు. ప్రస్తుత సమాజంలో ఉద్యమాలు ఎటువైపు వెళుతున్నాయి, ఎందుకు పుట్టుకొస్తున్నాయి అన్న విషయాలు మీమాంసమై ఉన్నాయి. కొన్ని ఉద్యమాలలో నిర్దిష్టమైన లక్ష్యాలు ఉన్నప్పటికీ....! లక్ష్యాలను ప్రజలకు వివరించే విషయంలో ఉద్యమ నాయకులు విఫల మవుతున్నారు. చాలా సందర్భాలు తమ స్వార్థ ప్రయోజనాల కోసం, సంఘంలో కృత్రిమ నాయకత్వం బలాన్ని పెంపొందించుకోవడానికి, కొందరు నాయకులు ధన ప్రభావానికి లోనై లక్ష్యాలను తారుమారు చేయటం, ఉద్యమాన్ని ఏ ఒక్కరి చేతిలోనే ఉండేలా చూసుకుంటూ ప్రజల హక్కులను నాయకత్వపు ఆంక్షలతో తప్పు తోవ పట్టిస్తున్నారు. తద్వారా ప్రజలను తప్పుడు ప్రేరేపణ భవనలతో సంఘవిద్రోహ శక్తులుగా తీర్చిదిద్దుతున్నారు. జిల్లాలో ఇలా పుట్టుకొస్తున్న ఎన్నో ఉద్యమాలు, నిజంగా హక్కుల కోసం పోరాడే ఉద్యమాలను ప్రజలలోకి వెళ్లకుండా అడ్డుకట్ట వేస్తున్నాయి. ఉద్యమ నాయకుల స్వార్థపూరిత లక్ష్యాలతో ప్రజాస్వామ్య సంకెళ్లలో ప్రజలు బందీలై ఉన్నారు.

నారీ శక్తిని యువత వినియోగించుకోవాలి

విశాలాంధ్ర - కోటబొమ్మాళి : మండలంలో ఎస్‌విఏఎం హైస్కూల్ కొత్తపల్లిలో శక్తి - 4 టెక్కలి డివిజన్ ఆధ్వర్యంలో శక్తి యాప్ పై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో శక్తి -4 టెక్కలి డివిజన్ ఇన్‌చార్జి ఎం.గిరిధర్ ద్రాశ్యాణి పాఠశాల కరస్పాండెంట్ నౌపడ రామారావు, డైరెక్టర్ దుబ్బ శివాజీ నాయుడు, ప్రభుత్వం ప్రవేశపెట్టిన నారి శక్తిని యువత సద్విని చేసుకోవాలని, అలాగే ఆపదలో ఉన్నటువంటి ప్రతి మహిళలకు ఎంత ఉపయోగ పడుతుందని, వారు కోరారు. అలాగే బాల్య వివాహాలు సైబర్ క్రైమ్ విద్యా హక్కు చట్టం తదితర అంశాలపై వారు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రామగోపాలరావు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా మామిడి శ్రీకాంత్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - ఎల్ఎన్‌పేట : ఎల్ఎన్ పేట జంక్షన్ వద్ద రాష్ట్ర తూర్పు కాపు సంక్షేమ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మామిడి శ్రీకాంత్ జన్మదిన వేడుకలు గురువారం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కేక్ కట్‌చేసి ఘనంగా నిర్వహించారు. అందరికి స్వీట్స్ పంచి పెట్టారు. అనంతరం లక్ష్మీనర్సుపేట ప్రభుత్వ హాస్పటల్ లో ఉన్న రోగులకు పండ్లు పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి కిలారి త్రినాధులు, మండల వైసీపీ నాయకులు కిలారి వెంకట రమణ,శ్రీను పండా,గేదెల విశ్వేశ్వరరావు, కె.మోహన్, కోటిపల్లి జగన్నాధం, కాగితాపల్లి అర్జున రావు, దుర్గారావు,శివ్వాల షణ్ముఖరావు పాల్గొన్నారు.

ఘనంగా శారదా మాత జయంతి ఉత్సవాలు

విశాలాంధ్ర - టెక్కలి : మండలంలోని తొలిసూరుపల్లి గ్రామంలో ఉన్న శ్రీ రామకృష్ణ మఠంలో గురువారం శారదా మాత జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. శ్రీ రామకృష్ణ మఠం అధ్యక్షులు నూక కనకారావు, కార్యదర్శి సిగిలిపల్లి పురుషోత్తం ఠాగూర్ ఆధ్వర్యంలో ఉదయం ప్రత్యేక పూజలు మరియు భజన కార్యక్రమాలు నిర్వహించారు. మధ్యాహ్నం 12 గంటల నుండి మహా అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో బగాది రామకృష్ణ, హరిశ్చంద్రరావు, తమ్మినేని ఆనందరావు, రటి ప్రకాష్ రావు సత్తారూ రవిబాబు, రంగారావు మాస్టారు, ఎండ నిమ్మరావు మొదలగు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

స్వగ్రామాకి వస్తూ ట్రైన్‌లో మత్స్యకార యువకుడు మృతి

విశాలాంధ్ర - సంతబొమ్మాళి : సంతబొమ్మాళి మండలం లక్కివలస ఎంపీటీసీ చింతల రాజులు కుమారుడు చింతల సంతోష్ (26) అనే మత్స్యకార యువకుడు స్వగ్రామానికి వస్తూ రైలులో వస్తుండగా మార్గమధ్యంలో గుండెపోటుతో గురువారం మృతిచెందాడు. వివరాల్లోకి వెళితే పీజీ జియాలజిస్ట్ విభాగంలో హిమాచల్ ప్రదేశ్ లో చదివాడు. కర్ణాటక రాష్ట్రము బళ్లారి లో ఉద్యోగం చేస్తున్నారు. అక్కడినుంచి స్వగ్రామం గెద్దలపాడు గ్రామానికి రావడానికి బుధవారం ట్రైన్ లో బయలుదేరారు. మార్గమధ్యంలో గురువారం ఉదయం నాగపూర్ సమీపంలో వచ్చేసరికి రైల్లో గుండెపోటుతో రావడంతో సంతోష్ అక్కడికక్కడే మృతి చెందాడు. కుమారుడు మరణ వార్త తెలియడంతో తండ్రి చింతల రాజులు అతని భార్య ఆదిలక్ష్మి కన్నీరు మున్నీరుగా ఏడ్చారు. చేతుకు అంది వచ్చిన కొడుకు హఠాత్తుగా మృతి చెందడంతో తల్లిదండ్రులు రోదనలు గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. శుక్రవారం మృతదేహం స్వగ్రామానికి చేరుతుందని స్థానికులు అంటున్నారు.

రీ సర్వే సమస్య పూర్తి స్థాయిలో పరిష్కరిస్తాం : ఆర్డీఓ వెంకటేష్

విశాలాంధ్ర - వజ్రపుకొత్తూరు : గతంలో జరిగిన రీ సర్వేలో రైతుల భూములకు సంబంధించిన సర్వే నెంబరులు నమోదులో జరిగిన తప్పులతో రైతులకు తీవ్ర ఇబ్బందుల జరిగాయని పలాస ఆర్డీవో వెంకటేష్ అన్నారు. గురువారం గుణుపల్లి సచివాలయంలో రెవిన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీ యొక్క భూ సర్వేలో జరిగిన తప్పులకు సంబంధించిన ధరఖాస్తులు చేసుకుంటే వెంటనే పరిష్కారించడం జరుగుతుందని అన్నారు. రెవిన్యూ సిబ్బంది అన్ని వేళల పూర్తి స్థాయిలో రైతులకు అందుబాటులో ఉంటారని తెలిపారు. కార్యక్రమంలో 17 ధరఖాస్తులు వచ్చినట్లు ఆర్డీవో తెలిపారు. కార్యక్రమంలో తహశీల్దార్ సీతారామయ్య, ఉప తహశీల్దార్ శ్రావణి, ఆర్.ఐ మనోహార్, విఆర్‌వోలు షన్ముఖరావు, వెంకటరావు, లక్ష్మణరావు, కూర్మారావు, రామక్రిష్ణ, ఇందిరాప్రియదర్శిణి, సచివాలయం సర్వేయర్లు పాల్గొన్నారు.

నమ్మిన సిద్ధాంతం కోసం మరణం వరకు పోరాటం ఆదర్శనీయం

ఏపీఆర్సీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల

విశాలాంధ్ర - పలాస : నమ్మిన సిద్ధాంతం కోసం మరణం వరకు చేసిన పోరాట యోధుడు ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం జిల్లా కమిటీ సభ్యుడు నర్తు సీతారాం అని ఏపీఆర్‌సి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాగుల వీరాంజనేయులు అన్నారు. గురువారం ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలోకాకినాడ జిల్లా నియోజకవర్గ కేంద్రం జగ్గంపేట శివారు రంగవల్లి నగర్ లో కామ్రేడ్ సీతారాం చిత్రపటానికి ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 10న సీతారాం అనారోగ్యంతో అమరుడయ్యారన్నారు. కామ్రేడ్ సీతారాం ఆంధ్ర ప్రదేశ్ రైతు కూలీ సంఘం శ్రీకాకుళం జిల్లా నాయకత్వంలో జిల్లా కమిటీ సభ్యుడుగా అనేక పోరాటాలు, ఉద్యమాలలో పాల్గొన్నారన్నారు. శ్రీకాకుళం జిల్లా ఉద్యమంలో అంచలంచలుగా ఎదిగాడని, కామ్రేడ్ సీతారాం అమరుడు కావడం శ్రీకాకుళం జిల్లా ఉద్యమానికి రైతు కూలీ సంఘం ఉద్యమానికి తీరని లోటని అన్నారు. తన నమ్మిన సిద్ధాంతం కోసం నిరంతరం పోరాడుతూ రైతుకూలీ సంఘానికి జిల్లాలో బలపడటానికి ఎంతో కృషి చేశాడన్నారు. చనిపోయేంత వరకు ఎర్ర జెండాను విడిచి పెట్టలేదని కొనియాడారు. కామ్రేడ్ సీతారాం జీవితం ఆదర్శనీయమన్నారు.ఆయన కుటుంబానికి ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం రాష్ట్ర కమిటీ తరపున ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, సంతాపం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రంగవల్లి నగర్ నాయకులు డాన్ శ్రీను, సత్తిబాబు, తాతబాబు, గంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

అంబావిల్లి వైసీపీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తా

శిమ్మ తేజేశ్వరరావు, పాపయ్య

విశాలాంధ్ర - హిరమండలం : మండలం లోని అంబావిల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ గా రానున్న స్థానిక సంస్థ ఎన్ని కల్లో వైఎస్సార్ సీపీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి గా పోటీ చేస్తామని అంబావిల్లి గ్రామానికి చెందిన వెలమ సామాజిక వర్గం నకు చెందిన శిమ్మ తెజేశ్వరరావు, శిమ్మ పాపయ్యలు గురువారం విశాలాంధ్ర ప్రతినిధి శ్రీనివాస్ కు వెల్లడించారు ఈసందర్భంగా శిమ్మ తెజేశ్వరరావు పాపయ్య లు మాట్లాడుతూ పాత పట్నం నియోజకవర్గ వైసీపీ మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి, అంబావిల్లి ఎంపీటీసీ సభ్యురాలు లుక లాపు సావిత్రమ్మ, వారి కుమారుడు లుకలాపు వర ప్రసాద్ లు అండ దండ లు తో రానున్న సర్పంచ్ ఎన్ని కల్లో పోటీ చేసేందుకు సిద్ధం గా ఉన్నామని వైసీపీ లో మండలఉపాధ్యక్షులు గా శిమ్మ తెజే శ్వర రావు కొన సాగుచున్నారు హిర మండలం మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా 4 పర్యాయములు శిమ్మ పాపయ్య కొనసాగారు. మా కుటుంబసభ్యులు శిమ్మ రమా వైసీపీ ప్రభుత్వం లో సచివాలయ కన్వీనర్ గా ఉండే వారు. మండలపుడ్ కమిటీ చైర్మన్ గా శిమ్మ నారాయణమ్మ గతంలో ఉండే వారు, శిమ్మ ఈశ్వరమ్మ ఇప్పుడు వార్డు మెంబెర్ గా కొన సాగుతున్నారని 1992 సంత్సరం నుండి శిమ్మ పాపయ్య రాజకీయాల్లో కాంగ్రెస్, వైసీపీ లో కొనసాగారు. 1210 ఓటర్లు 10 వార్డు లు కలవు అంబావిల్లి గ్రామం, రెల్లి వలస గ్రామాలు అంబావిల్లి పంచాయతీ లో ఉన్నాయి పంచాయతీలో ని ప్రజల కష్టసుఖాల్లో పాలు పంచుకొని ప్రజలతోనే ఉంటున్నాము మమ్మల్ని మా ఓటరు మహాశయులు సర్పంచ్ ఎన్నికల్లో అందరిస్తారని తప్పకుండా గెలిచే అవకాశాలు ఉన్నాయని ఈ సందర్భంగా చెప్పు కొచ్చారు.

ధాన్యం కొనుగోలులో ప్రభుత్వం వైఫల్యం

- మధ్యవర్తుల దోపిడీతో రైతులకు మోసం
- మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం విమర్శ

విశాలాంధ్ర - ఆమదాలవలస : ధాన్యం కొనుగోలు విషయంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా వైఫల్యాన్ని చవిచూస్తోందని, రైతులు తీవ్రమైన దగా పాలవు తున్నారని మాజీ స్పీకర్,వైసీపీ శ్రీకాకుళం పార్లమెంట్ నియో జకవర్గ సమన్వయకర్త తమ్మినేని సీతారాం ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం ఆమదాలవలసలోని తన స్వగృహంలో మీడియా సమావేశం నిర్వహించిన ఆయన,ప్రస్తుత ధాన్యం కొనుగోలు విధానంపై ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని అయన ఎండగట్టారు.ప్రభుత్వం నుండి స్పష్టమైన కొనుగోలు విధానం లేక పోవడం వల్ల గ్రామీణ ప్రాంతాల్లో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన విమర్శించారు. పంట చేతికి వచ్చా కా రైతులకు ప్రభుత్వం ఏ సహాయమూ చేయడం లేదన్నా రు.కొంటే కొంటామన్న చెప్పిన మాటకైనా నిలబడడం లేదని ఆక్షేపించారు.స్పష్టమైన పాలసీ లేకపోవడం రైతులను దోపిడీకి గురిచేస్తోందన్నారు.ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా మధ్య వర్తులు,దళారులు ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఆధిపత్యం చెలాయిస్తున్నారని సీతారాం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మధ్యవర్తులు రైతుల చెమట చిందించి పండించిన ధాన్యాన్ని తమకు వచ్చిన కాడికి దోచుకుంటున్నారన్నారు.ఎక్కడ చూసినా బరువు కోతలు,తేమ పేరుతో మోసాలు, ప్రభుత్వం చూస్తూ మౌనంగా ఉందని ఆయన మండిపడ్డారు.సొసైటీల నుండి మిల్లుల వరకు అన్ని దశల్లో రైతులకు న్యాయం జరగకపోవడం, పంట నాణ్యత ఎంత బాగున్నా ధరలో అయాచిత కోతలు విధించడం వలన రైతులు భారీ నష్టం చవిచూస్తున్నారని ఆయన పేర్కొన్నారు.ధాన్యం కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా ఉండాలని, ప్రభుత్వం వెంటనే ప్రత్యక్ష చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.రైతులను కాపాడటం ప్రభుత్వ బాధ్యత.కానీ ప్రభుత్వం తిరస్కరిస్తే, రైతుల పక్షాన తామే పోరాటం చేస్తామని సీతారాం హెచ్చ రించారు. ధాన్యం కొనుగోలుపై స్పష్టమైన పాలసీ ప్రకటిం చాలని,మధ్యవర్తుల దోపిడీపై ప్రభుత్వం నియంత్రణ చర్యలు చేపట్టాలని తమ్మినేని డిమాండ్ చేశారు.మద్దతు ధరను రక్షించే విధంగా మిల్లుల కార్యకలాపాలను పర్యవేక్షించాలని కోరారు.

జిల్లాలో ధాన్యం కొనుగోలులో అక్రమాలు వెలుగులోకి...

జిల్లాలో ధాన్యం కొనుగోలు వ్యవస్థ పూర్తిగా అవినీతి పాలు అయిందని, మిల్లర్లు,సంబంధిత అధికారులు,మిల్లర్ల యూని యన్ ప్రతినిధులు కలసి రైతును బహిరంగంగా దోచుకుంటు న్నారని మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం మండిపడ్డారు. ధాన్యం కొనుగోలులో మిల్లర్లు రైతుల నుండి 3 నుంచి,4 కిలోల వరకు అదనంగా తీసుకుంటున్నారని అన్ని వైపుల నుంచి ఫిర్యాదులు వస్తున్నా,సివిల్ సప్లై శాఖ మాత్రం చేతులు ముడుచుకుని కూర్చుందని ఎద్దేవా చేశారు.ఒక్కో బియ్యం లారీపై సివిల్ సప్లై అధికారులు 2,500 రూపాయ లు వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు రావడం చాలా బాధాకరమని,ఈ డబ్బులు ఎవరి ఖాతాలోకి వెళ్లాయో నిగ్గుతా ల్చాలని కోరారు. ఎవరి అనుమతితో వసూలు చేస్తున్నారని తమ్మినేని ప్రశ్నించారు.ఇది నేరుగా రైతులపై భారం పడే అక్రమ వసూళ్లేనని ఆయన పేర్కొన్నారు.జిల్లాలోని గోడౌన్స్ అన్నీ ఎఎస్ డబ్ల్యూ సి ద్వారా అద్దెకు తీసుకున్నప్పటికీ, నిర్వహణ బాధ్యత పూర్తిగా ఓనర్లకే అప్పగించడం, వారు ఒక్కో బియ్యం లారీపై 400 రూపాయలు వసూలు చేయడం వ్యవస్థలో అక్రమాలు ఎంత లోతుగా ఉన్నాయో చెప్పక చెబుతుందని మాజీ స్పీకర్ వ్యాఖ్యానించారు.ధాన్యం రైస్ మిల్లులకు తరలించేటప్పుడు ట్రాన్స్‌పోర్టర్లు 10 రూపాయల 'లంచం' తీసుకుని మిల్లర్లకు సేవలు అందిస్తున్నారంటే వ్యవస్థ పూర్తిగా కుప్పకూలిపోయిందని ఆయన విమర్శించా రు.మిల్లులకు ప్రభుత్వం చెల్లించాల్సిన బిల్లులపై 10 శాతం పన్ను ముసుగులో మంత్రి సోదరులు,వారి అనుచరులు, అసోసియేషన్ పేరుతో 8 కోట్ల రూపాయలు వసూలు చేసేరనే ఆరోపణలు వెలుగులోకి రావడంతో, దీనిపై సమగ్ర విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు.అధికార దుర్వినియోగం లేకుండా ఒక రూపాయి కూడా కదలని పాల నగా మారిందని ధ్వజమెత్తారు.రైతు శ్రమను కాపాడాల్సిన వారితో కలిసి దోపిడీ చేస్తున్న వ్యవస్థను తక్షణమే కూలదోసే బాధ్యత జిల్లా కలెక్టర్‌దేనని,కానీ ఇప్పటివరకు కలెక్టర్ ఎలాంటి కఠిన చర్యలు తీసుకోలేదని ఆయన విమర్శించా రు.జెసి స్థాయిలో కూడా సమస్యలను నిదానంగా తీసుకో వడం,ఫిర్యాదులను పట్టించుకోకపోవడం వల్లే ఇటువంటి అవినీతి విలయ తాండవం చేస్తుందని తమ్మినేని ఆరోపిం చారు. జిల్లాలో ఇప్పటికే 30 గ్రానైట్ పాలిషింగ్ యూనిట్లు అవినీతి,అధిక భారం,లైసెన్స్ సమస్యలతో మూతపడిన పరిస్థితిలో,ఇదే విధంగా కొనసాగితే రైస్ మిల్లులు మూసుకు నే పరిస్థితి వస్తుందని ఆయన హెచ్చరించారు.

బాబాయి, అబ్బాయి పాలనపై తమ్మినేని పరోక్ష వ్యంగ్యం...

జిల్లాలో యంత్రాంగంపై రాజకీయ ప్రభావం పెరిగిపోతూ, అధికార కార్యాలయాలకు కూడా తాళాలు వేసే పరిస్థితి నెలకొన్నదని వైసీపీ సీనియర్ నేత, మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం విమర్శించారు.జిల్లా వ్యవహారాలు పూర్తిగా జిల్లాకు చెందిన మంత్రి ఆధీనంలో నడుస్తున్నాయని ఎద్దేవా చేశారు. జిల్లాలో బాబాయి కుమ్మేస్తే,దేశంలో అన్ని ఎయిర్‌పోర్టకు తాళాలు వేసి అబ్బాయి చెలాయిస్తున్నారని తమ్మినేని ఎండగట్టారు. స్థానిక పరిపాలన నుంచి కేంద్ర స్థాయి వరకు ఒకే కుటుంబం అధికారాన్ని తమ మనుగడకు వాడుకుంటోందని ఆయన ఆరోపించారు.

నగరంపల్లి పాఠశాలలో క్రీడా పోటీలు ప్రారంభం

విశాలాంధ్ర - వజ్రపుకొత్తూరు : మండలం నగరంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో జరిగిన 76వ పలాస నియోజకవర్గ స్థాయి అంతర పాఠశాలల బాలబాలికల ఆటల పోటీలలో భాగంగా మొదటి రోజు గురువారం బాలికలకు కబడ్డీ, వాలీబాల్, కోకో, బాల్ బ్యాడ్మింటన్, టెన్నికాయిట్, బ్యాడ్మింటన్ అలాగే బాలురకు అథ్లెటిక్స్ సీనియర్ మరియు జూనియర్ విభాగంలో పోటీలు జరిగాయి. ఈ కార్యక్రమంలో ప్రధానో పాధ్యాయులు టి.హేమరావు, ఎంపీడిఓ రమేష్ నాయుడు, ఎస్ఎంసీ చైర్మన్ బి.లక్ష్మిపతి, సర్పంచ్ డి.పద్మావతి, ఎంపీటీసీ డి.మోహనరావు, మాజీ పీఏసీఎస్ చైర్మన్ డి.హేమం బాబు చౌదరి, ఎఈఓ బి.వెంకట రమణ జయరాం చౌదరి, చక్రవర్తి, ఉపేంద్ర రావు, నీలరావు, అప్పారావు, వ్యాయామ ఉపా ధ్యాయులు పి.తవి టయ్య, కే. హరి బాబు, పి. గజేంద్ర, జే. నారాయణ పాల్గొన్నారు.

Government of Andhra Pradesh
Endowments Department

E-PROCUREMENT TENDER NOTICE

3rd CALL

Reconstruction of Mandapam to Sri Chakraperumalla Swamy Temple at Bejjiputtuga (V), Kaviti (M), Srikakulam district. NIT No.P/COE/986/2025, Dt.18.08.2025. For further details log onto website https://tender.apeprocurement.gov.in For further details contact Ph. 8897518275.

TRUSTEE
Sri Chakraperumalla Swamy Temple,
Bejjiputtuga (V), Kaviti (M),
Srikakulam district.

అంబేద్కర్ హెల్పింగ్ హాండ్స్ సభ్యులు వితరణ

విశాలాంధ్ర-కవిటి: కవిటి మండలం డి.గొనప పుట్టుగ గ్రామంలో కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న బడియా నాగమణికి ఆ గ్రామానికి చెందిన అంబేద్కర్ హెల్పింగ్ హాండ్స్ సభ్యులు రూ. 5 వేలు ఆర్థిక సాయం అందజేశారు.మరింత మంది దాతలు, స్వచ్ఛంద సంస్థలు యువజన సంఘాలు ముందుకు వచ్చి నాగమణి కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలని అంబేద్కర్ హెల్పింగ్ హాండ్స్ సభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు పందిరి లోకేష్, పందిరి హిమావతి, పి.రోజా రాణి, టి.రామ్మూర్తి, బి.ధనుంజయ, పి. గోపాలు, పి.కేశవరావు, బి.కర్ణారావు, బి.దుర్యోధన రావు,కే.మోహనరావు, బి.రామారావు, బి.హరికృష్ణ, బి.పవన్, టి.చరణ్, టి.జగన్నాయకులు, ఇతర సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

కుళ్ళిపోయిన మోంథా తుఫాను బంగాళాదుంపలు, ఉల్లిపాయలు

పెంటకుప్ప లో పారేసిన డీలర్

విశాలాంధ్ర -సంతబొమ్మాళి:సంతబొమ్మాళి మండలం లో మోంథా తుఫాన్ సరుకులు నేలపాలయ్యాయి. తుఫాన్ వచ్చి దాదాపు 40రోజులు అవుతున్నా. నేటికీ మత్స్యకారులకు పంపిణి కాకపోవడంతో అవి డీలర్ల వద్దే మొలకలు వచ్చి, కుళ్ళిపోయాయి. దీనితో చేసేది లేక కొందరు డీలర్లు పారవేశారు. మరికొందరు కుళ్ళిన సరుకులు మూటలు తోనే నిలువ ఉంచారు. వివరాలు లోకి వెళితే మోంథా తుఫాన్ అక్టోబర్ 30న వచ్చింది. అందులో భాగంగా సంతబొమ్మాళి మండలం లోని భావనపాడు, కె లింగూడూ, మేఘవరం, మరువాడ, లక్కీవలస, మలగాం, జగన్నాధపురం, ఉమిలాడ 8మత్యకార గ్రామ పంచాయతీ లోని మత్యాకారుల కోసం బియ్యంతో పాటు 1806కిలోల బంగాళా దుంపలు,1806కిలోల ఉల్లిపాయలు మొదటి విడత లో మంజూరుచేశారు. అయితే ఆ సరుకులు మత్స్యకారులందరికి సరిపడని కొందరికిచ్చి ఇంకొందరికి ఇవ్వకపోతే గ్రామాల్లో తగాదాలు ఏర్పడతాయని పంపిణీ చేయకుండా నిలిపివేశారు. దింతో బియ్యం పంపిణీలో జాప్యం జరిగిన పర్వాలేదుగాని మిగతాసరుకులు బంగాళదుంపలు ఉల్లిపాయలు బస్తాల్లోనే మొలకలు వచ్చికుల్లిపోయాయి. ఈవిషయం పలుమార్లు డీలర్లు అధికారులు కు చెప్పినప్పటికీ మిగతా సరుకులు రాకపోవడంతో ఈపంపిణీలో తీవ్రజాప్యం జరిగింది. ఈ విషయం ఇటీవల జరిగిన మండల సమావేశం పలువురు సభ్యులు లేవనేత్తి నప్పటికీ మత్యాకారులకు సరిపడ్డ సరుకులు రాకపోవడంతో, నేటికీ డీలర్ల వద్దే సరుకులు నిల్వా ఉండిపోయి పాడైపోయాయి. ఇప్పటికైనా అధికారులు చొరవచూపి మోంథా తుఫాన్ సరుకులు మత్య కారులందరకు అందేలా చర్యలు చేపట్టాలాని మత్యకార ప్రతినిధులు కోరుతున్నారు.

నెహ్రూ పార్కును పరిశీలించిన ఏపీటీపీసీ చైర్మన్ వజ్జ

విశాలాంధ్ర-పలాస: పలాస కాశీబుగ్గ మునిసిపాలిటీ ప్రజలకు ఆహ్లాదాన్ని కలిగించే ఏకైక ప్రాంతం ముత్యాలమ్మ కోనేరు నెహ్రు పార్క్ ను గురువారం రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ వజ్జ బాబూరావు మున్సిపల్ కమిషనర్ ఐ. శ్రీనివాస్ తో కలిసి పరిశీలించారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ తాను మొట్టమొదటి మున్సిపల్ చైర్మన్ గా ఎన్నికైన తర్వాత ముత్యాలమ్మ కోనేరు ను నెహ్రూ పార్క్ గా అభివృద్ధి చేసి దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించినట్లు గుర్తు చేశారు. ప్రస్తుతం నెహ్రూ పార్క్ శిథిలావస్థకు చేరుకుందని ఆవేదన వ్యక్తం చేశారు. పార్క్ సుందరీకరణకు సంబంధించిన పనులు, అక్కడ సమస్యలు తెలుసుకుని ఎమ్మెల్యే గౌతు శిరీష దృష్టిలో పెడతానని అన్నారు.జంట పట్టణాలు ఆధునీకరణ కోసం కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు సప్ప నవీన్, డొక్కరి శంకర్, యవ్వారి మోహనరావు మాస్టర్, గాలి కృష్ణారావు,జన అప్పారావు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

బీసీ హాస్టల్ తనిఖీ:

పలాస లో గల మహాత్మ జ్యోతిరావు పూలే బీసీ సంక్షేమ పాఠశాలను, హాస్టల్ ను గురువారం ఏపీటీపీసీ చైర్మన్ వజ్జ బాబురావు అకస్మికంగా తనిఖీ చేశారు. పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష ఆదేశాల మేరకు పలాస శివాజీ నగర్ ప్రాంతంలో ఉన్న బాలికల పాఠశాలను తనిఖీ చేసి మౌలిక సదుపాయాలను పరిశీలించారు.

కొత్తూరు మండల కేంద్రంలో డాగ్ స్కేడ్ తనిఖీలు

విశాలాంధ్ర - కొత్తూరు: మండల కేంద్రం కొత్తూరు లో ఆర్టీసీ కాంప్లెక్స్, షాపింగ్ మాల్, సూపర్ మార్కెట్లు, పలు దుకాణాల్లో బుధవారం పోలీస్ జాగిలంతో కొత్తూరు ఎస్సై కే. వెంకటేష్ ఆధ్వర్యంలో విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. జిల్లా ఎస్పీ మహేశ్వర్ రెడ్డి ఆదేశాలు మేరకు పోలీసు జాగిలంతో మాదక ద్రవ్యాలు, మత్తు పదార్థాలు నిల్వలు, రవాణా, అమ్మకాలు నిషేదించటానికి ఈ ఆకస్మిక తనిఖీలు చేశారని ఎస్సై కే. వెంకటేష్ తెలిపారు. ఈ తనిఖీ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ తిరుపతిరావు మరియు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై పోరాడుతున్న బిజెపి నాయకులు

- స్మశాన వాటిక సమస్య పరిష్కరిస్తున్న అధికారులు
- తక్షణమే స్పందించిన అధికారులకు ధన్యవాదాలు తెలుపుతున్న బిజెపి నాయకులు

విశాలాంధ్ర-టెక్కలి: మండలంలోని తొలిసూరుపల్లి పంచాయతీకి చెందిన సైనిక్ నగర్ సమీపంలో ఉన్న స్మశాన వాటిక సమస్యపై ఇటీవల బిజెపి నాయకులు ఆర్డీవో ఎం కృష్ణమూర్తిని కలిసి ప్రజలు పడుతున్న కష్టాలు గురించి వివరించారు. దీనిపై అధికారులు తక్షణమే స్పందించి బుధవారం మండల సర్వేయర్ బాల రెడ్డి, స్థానిక సర్వే గోవిందు కలిసి ఆ ప్రదేశాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షులు మరియు కోటబొమ్మాలి మార్కెటింగ్ డైరెక్టర్ జర్జన రాంజీ అధికారులతో మాట్లాడుతూ అక్కడ పడుతున్న సమస్యల గురించి వివరిస్తూ ముళ్ళ పొదలను తొలగించాలని, స్థలం మొత్తం సర్వే చేపట్టి, స్మశాన స్థలం మొత్తం కంచితో రక్షణ కల్పించాలని కోరారు. దీనిపై అధికారులు వెంటనే జెసివి సహాయంతో ముళ్ళ పొదలను తొలగిస్తున్నారు. ఇంతలో ఈ స్మశాన వాటిక స్థలం మొత్తం 0.50 సెంట్లుగా రికార్డులో ఉందని, స్థలంలో ఉన్న మొత్తం ముళ్ళ పొదలను తొలగించాలంటే కొంత సమయం పడుతుందని అధికారులు తెలిపారు. దీనిపై పూర్తి దర్యాప్తు జరిపి స్మశాన వాటిక స్థలం కు సరిహద్దులు వేసి పంచాయితీకి అప్పచెప్పుతామని అధికారులు హామీ ఇచ్చారు. ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కరిస్తున్న అధికారులకు బిజెపి నాయకులు ధన్యవాదాలు తెలుపుతున్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ హరి, జిల్లా యువజన మోర్చా అధ్యక్షులు బూరి నరేంద్ర, ధూపాన రాజ్ కుమార్, జనరల్ సెక్రెటరీ శాసన పూరి శ్రీను, ఉపాధ్యక్షులు ఆకులు ప్రకాష్, బాబురావు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

లింగ వివక్షత లేని సమాజమే అందరి లక్ష్యం కావాలి

విశాలాంధ్ర-కోటబొమ్మాళి: లింగ వివక్షత లేని సమాజమే అందరి లక్ష్యం కావాలని, అదే జెండర్ రిసోర్స్ సెంటర్ లక్ష్యమని, సమాజంలో స్త్రీ పురుష బేధం లేకుండా అందరూ సమానత్వంతో ఉండాలని రాష్ట్ర కళింగ కోమటి చైర్మన్ బోయిన గోవిందరాజు అన్నారు. గురువారం మండల సమైక్య కార్యాలయంలో జరిగిన జండర్ రిసోర్స్ సెంటర్ ప్రారంభ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ జెండర్ రిసోర్స్ సెంటర్ వలన కుటుంబ తగాదాలు పరిష్కారంతోపాటు భార్యాభర్తల మధ్య వివాదాలకు కూడా కౌన్సిలింగ్ ద్వారా పరిష్కరించబడును. ఈ జెండర్ రిసోర్ సెంటర్లో మండల సమైక్య తో పాటు పంచాయతీరాజ్, రెవెన్యూ, పోలీస్, విద్య, ఆరోగ్యం మొదల్కైన డిపార్ట్మెంట్లు సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని వినియోగించుకొని సమాజంలో మంచి జరగాలని గ్రామస్థాయిలో గ్రామ సంఘాలు పూర్తి బాధ్యత తీసుకొని కార్యక్రమం విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ పిఏసిఎస్ అధ్యక్షులు కింజరాపు హరివర ప్రసాద్, పిఏసిఎస్ అధ్యక్షులు వెలమల విజయలక్ష్మి, మండల టిడిపి అధ్యక్షులు బోయిన్ రమేష్, మాజీ ఎంపీపీ తర్ర.రామకృష్ణ, కర్రీ అప్పారావు, సౌడాము ఎంపీటీసీ పి. సింహాచలం, జిల్లా సమైక్య అధ్యక్షులు పంగ భానుమతి, మండల సమైక్య అధ్యక్షులు మెండ సుశీలమ్మ, డిపిఎం నారాయణరావు, ఏపీఎం సూర్యనారాయణ మరియు మండల స్థాయి నాయకులు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

శక్తి బృందం అవగాహన

విశాలాంధ్ర-పలాస: మహిళలు, బాలికల భద్రత కోసం పలాస ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శక్తి బృందం అవగాహన కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఆపద సమయంలో ఎలా తమను తాము రక్షించుకోవాలి చట్టాలపై అవగాహన, డ్రగ్స్ పై అప్రమత్తత, రహదారి భద్రత తదితరాలను వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ కె.నరసింహమూర్తి, శక్తి టీం ఇన్ ఛార్జి, ఏఎస్ఐ ఎస్.బైరాగి, కానిస్టేబుల్స్ బి.ధనలక్ష్మి, కె.వాసుదేవరావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు కొండల మధుబాబు, తమ్మినేని వాసుదేవరావు, తమ్మినాన పాపారావు తదితరులు పాల్గొన్నారు.

పుట్టినరోజు కు ట్రస్ట్ కు వితరణ

విశాలాంధ్ర-కొత్తూరు: మండలం మహాసింగి గ్రామానికి చెందిన రాంప్రసాద్ పాత్రో (లిల్లీ హెూటల్) కుమారుడు సాయినాథ్ పాత్రో పుట్టినరోజు సందర్బంగా స్థానిక శ్రీ భగత్ సింగ్ చారిటబుల్ ట్రస్ట్ కు 1000/-రూ విరాళం గా అందించారు.అంతేకాకుండా సమాజంలో జరిగే సేవ కార్యక్రమలలో పాల్గొంటు ట్రస్ట్ నిర్వహించే సేవా కార్యక్రమాలకు రాంప్రసాద్ పాత్రో సహకారం అందిస్తున్నరని శ్రీ భగత్ సింగ్ ట్రస్ట్ నిర్వహకులు తెలిపారు

పర్యావరణం పరిరక్షణ అందరి భాద్యత

విశాలాంధ్ర-కవిటి: పర్యావరణం పరిరక్షణ అందరి భాద్యత అని కళ్యాణి ఇంగ్లీస్ మీడియం పాఠశాల ప్రిన్సిపాల్ బిందుమాధవి అన్నారు. పర్యావరణం పరిరక్షణలో మేము సైతం అంటూ పాఠశాల విద్యార్థులు గురువారం కవిటి మండలం పుక్కళ్లపాలెం బీచ్ గత నెల ఫిక్నిక్ సీజన్ ప్రారంభం కావడంతో అక్కడ ఉన్న చెత్తను అంతా ఒక చోట పోగు చేసి కాల్చివేయడం జరిగింది. కవిటి బీచ్‌కు ఇచ్ఛాపురం, సోంపేట మండలాల నుంచి అధిక సంఖ్యలో పర్యాటకులు వస్తున్నారు. వారికి ఇబ్బందులు కలగకుండా విద్యార్థులు సరుగుడు తోటలు, బీచ్ వద్దను శుభ్రం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఇంటి పన్నుల వసూలు తొందరగా చేపట్టాలి

విశాలాంధ్ర-నందిగాం: ఇంటి పన్నుల వసూలు తొందరగా చేపట్టాలని డీఎల్పీవో ఐవీ రమణ ఆదేశించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో పంచాయతీ కార్యదర్శులతో గురువారం సమావేశం నిర్వహించి మాట్లాడారు. నాన్ టాక్స్ తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డెప్యూటీ ఎంపీడీవో హరికృష్ణ, సంతోష్కుమార్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

వ్యవసాయ కళాశాలలో అంతర కళాశాలల క్రీడల పోటీలు నేటి నుంచి

విశాలాంధ్ర-ఎచ్చెర్ల: ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ యూనివర్సిటీ పరిధిలోని అంతర కళాశాలల విద్యార్థుల క్రీడల, సాంస్కృతిక, లిటరరీ మీట్ పోటీలు శ్రీ కింజరాపు ఎర్రన్నాయుడు వ్యవసాయ కళాశాల (ఎస్ఎస్ఆర్ పురం) లో శుక్రవారం నుంచి జరుగుతున్నాయని కళాశాల కార్యదర్శి, కరస్పాండెంట్ డాక్టర్ బుడుమూరు శ్రీరామ్మూర్తి గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ పోటీలు ఈ నెల 12 నుంచి 15వ తేదీ వరకు జరుగుతాయన్నారు. ఎన్జీరంగా వ్యవసాయ యూనివర్సిటీ పరిధిలోని వివిధ వ్యవసాయ కళాశాలల నుంచి విద్యార్థులు ఈ పోటల్లో పాల్గొంటారని చెప్పారు. యూనివర్సిటీ నుంచి వీసీ డాక్టర్ ఆర్. శారద జయలక్ష్మి దేవి. డీన్ ఆఫ్ స్టూడెంట్ ఎఫైర్స్ డాక్టర్ జి. రామచంద్రరావు. నైర కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ జి. జోగినాయుడు తదితరులు పాల్గొంటారన్నారు.

సాంకేతిక నైపుణ్యంతోనే ఉజ్వల భవిత

విశాలాంధ్ర-ఎచ్చెర్ల: మార్కెట్ అవసరాలకు అనుగుణంగా విద్యార్థులు సాంకేతిక నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని సెంట్రల్ టూల్ రూమ్ ట్రెనింగ్ (సీటీటీసీ, భువనేశ్వర్)కు చెందిన రీసోర్స్ పర్సన్ శక్తి పద మహాపాత్ర అన్నారు. శ్రీ వెంకటేశ్వ ఇంజనీరింగ్ కళాశాల (ఎచ్చెర్ల)లో గురువారం నిర్వహించిన వర్క్షాపులో ఆయన మాట్లాడారు. త్రీడి ప్రింటింగ్, ఐవోటీ, రోబోటిక్స్, సీఎన్సీ, మాస్టర్ కేం, రివిట్, ఎలక్ట్రికల్ క్యాడ్ తదితర కోర్సులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్వీవీ రమణమూర్తినాయుడు, మెకానికల్ విభాగాధిపతి కె.ప్రేమకుమార్, సీటీటీసీ ప్రతినిధులు నిర్మల్ సేథ్, శేఖర్ సేథీ తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న టెట్ పరీక్షలు

విశాలాంధ్ర-ఎచ్చెర్ల: ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) కొనసాగుతున్నాయి. రెండో రోజైన గురువారం మండలంలోని శ్రీ శివానీ ఇంజనీరింగ్ కళాశాల (చిలకపాలెం) లో రెండు షిప్స్ కలిపి 316కు 295 మంది, శ్రీ వెంకటేశ్వర ఇంజనీరింగ్ కళాశాల (ఎచ్చెర్ల)లో రెండు షిప్ ల్లో కలిపి 200కు 190 మంది హాజరయ్యారు. టెట్ పరీక్షలు ఈ నెల 21వ తేదీ వరకు జరుగుతాయి.

18,19 తేదీల్లో బీఆర్ యూలో జాతీయ సెమినార్

విశాలాంధ్ర-ఎచ్చెర్ల: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ యూనివర్సిటీలో ఈ నెల 18,19 తేదీల్లో జాతీయ సదస్సు నిర్వహిస్తున్నట్లు వర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి.అడ్డయ్య తెలిపారు. వర్సిటీ, సచ్చిదానంద మూర్తి మల్టీ కల్చరల్ ఎంటర్ రెలిజియస్ అండ్ ఫీస్ స్టడీస్ సంయుక్తం గా ఈ సదస్సు నిర్వహిస్తున్నామన్నారు. ది రోల్ ఆఫ్ ఇండియా నాలెడ్జ్ సిస్టమ్ ఫిలాసఫీ ఇన్ ఇండియా కల్చర్ అండ్ రెలిజియ న్, ఫెర్పెక్టివ్ ఆఫ్ ఏఎస్ మూర్తి అనే థీమ్ పై ఈ సదస్సు జరుగుతుందన్నారు. దీనికి ఒడిసా గవర్నర్ డాక్టర్ కంభంపాటి హరిబాబు, పద్మభూషణ్ అవార్డు గ్రహీత యార్లగడ్డ లక్ష్మీప్రసాద్, రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్ డాక్టర్ కె.మధుమూర్తి తదితరులు హాజరవుతారన్నారు.

మానవ హక్కులను వినియోగించుకోవాలి

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: మానవ హక్కులను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని, జిల్లా వినియోగదారుల కోర్ట్ సభ్యురాలు జి.రాధారాణి అన్నారు. స్థానిక కాకినాడ ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాలలో మానవ హక్కులపై అవగాహన కార్యక్రమాన్ని ప్రిన్సిపాల్ కె.శివ శంకర్, బిహెచ్ఆర్సీ జాతీయ వైస్ చైర్మన్ డా.ఎన్.ప్రభు ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్య అతిగా జిల్లా వినియోగదారుల కోర్ట్ సభ్యురాలు జి.రాధారాణి పాల్గొని మాట్లాడుతూ ప్రపంచ మానవ హక్కుల మాసం సందర్భంగా, కళాశాలలో విద్యార్థినిలకు అవగాహన కల్పిస్తున్నామని, వినియోగదారులు మానవ హక్కులపై అవగానే లేక వినియోగించుకోవటం లేదన్నారు. మనకు రాజ్యాంగం ప్రసాదించిన హక్కులపై ప్రతి ఒక్కరు అవగహన కలిగి ఉండాలని, నేడు విద్యార్థులు ఎన్నో సమస్యలను ఎదురుకుంటున్నారని, సమస్యలను ఎదురుకోవడానికి న్యాయసహాయం కోసం కోర్ట్ లను సంప్రదించవచ్చన్నారు. భారతీయ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ రాష్ట్ర అధ్యకురాలు మని శర్మ మాట్లాడుతూ అన్యాయంకు గురి అయినప్పుడు, భయపడకుండా మనకు ఉన్న హక్కులను వాడుకొని ఎదురుకోవాలని, చాలామంది అపోహలతో ముందుకు రావటంలేదన్నారు. నేటి యువత వీటిని దృష్టిలో పెట్టుకొని హక్కులపై అవగహన కలిగి, ఇతరులను కూడా చైతన్యవంతులను చేయాలన్నారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపాల్ కే.శివ శంకర్, జిల్లా మహిళా అధ్యక్షురాలు కే.సౌజన్య లు ప్రసంగించి, విద్యార్థులకు హక్కులపై లఘు ప్రశ్నలు వేస్తూ అవగాహన కల్పించారు.

వి ఈ ఆర్ ప్రాజెక్టులు వేగవంతం చేయాలి

- జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

విశాలాంధ్ర-శ్రీకాకుళం: విశాఖ ఎకనామిక్ రీజియన్ (వి ఇ ఆర్)లో భాగంగా జిల్లాకు ప్రతిపాదించబడిన 12 భారీ ప్రాజెక్టులకు సంబంధించి జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ సమీక్ష నిర్వహించారు. వి ఇ ఆర్ పరిధిలో తొమ్మిది జిల్లాలు ఉన్నాయి. గురువారం కలెక్టర్ కార్యాలయంలో సమావేశ మందిరంలో శ్రీకాకుళం జిల్లా అభివృద్ధికి సంబంధించి ప్రతిపాదిత ఏ ఏ ప్రాజెక్టులకు ఏ దశలో ఉన్నది, వాటికి సంబంధించి భూసేకరణ, మౌలిక వసతులు, సమగ్ర ప్రాజెక్ట్ నివేదిక, అభిప్రాయ వ్యక్తీకరణ తదితర విషయాలను ఏ దశలలో ఉన్నది ప్రాజెక్టుల వారీగా అడిగి తెలుసుకున్నారు. వీటిని త్వరిత గతిని ముందుకు తీసుకువెళ్లేందుకు చేపట్టాల్సిన చర్యలపై సూచనలు జారీ చేశారు. ఏ ప్రాజెక్టులు ఎంత ప్రతిపాదిత పెట్టుబడితో వచ్చుటకు అంగీకారం తెలుపుతున్నారు,వాటి వలన చేకూరే ఉపాధి కల్పన అవకాశాలు వాటిని పరిశీలించారు. ఈ సమావేశంలో పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ శ్రీధర్, టెక్కలి శ్రీకాకుళం ఆర్డిఓ లు కృష్ణమూర్తి నాయుడు సాయి ప్రత్యూష, ముఖ్య ప్రణాళిక అధికారి లక్ష్మీ ప్రసన్న, పరిశ్రమలు, రహదారులు భవనములు, అగ్రికల్చర్, హార్టికల్చర్ పశుసంవర్ధక శాఖ, పొల్యూషన్ కంట్రోల్, బోర్డ్ గ్యాస్ అథారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

మహిళల ద్వారానే సమాజంలో మార్పు రావాలి

విశాలాంధ్ర-కవిటి: స్వయంశక్తి సంఘాల మహిళల ద్వారానే సమాజంలో మార్పు తీసుకురావాలని ఏపీఎం గోవిందరావు అన్నారు. మహిళా సమైక్య భవనంలో మహిళ సమైక్య సభ్యులు,సిఎఫ్లకు మూడవ రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజం లో విద్య,ఆరోగ్యం,వ్యవసాయం, సామాజిక భద్రత వంటి అంశాలపై శిక్షణ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అకౌంటెంట్ పూడి సుహాసిని, ఆపరేటర్ కుసుమ,ఎంసీఎల్ఎఫ్లు,సీసీలు, వీవోఏలు,మండల సమైక్య సభ్యులు పాల్గొన్నారు.

సచివాలయ అధికారులు సమయపాలన పాటించాలి

విశాలాంధ్ర -కోటబొమ్మాళి: సచివాలయ అధికారులు సమయపాలన పాటించి తమకు అప్పజెప్పిన బాధ్యత సక్రమంగా నిర్వహించాలని టెక్కలి డీఎల్పీవో అరివేలు మంగమ్మ అన్నారు. అమె గురువారం కోటబొమ్మాళి 1,2 సచివాలయాలను సందర్శించి పలు రికార్డులు పరిశీలించారు. సచివాలయ అధికారులు పనితీరు కొంత అసంతృప్తిగా ఉందని వెంటనే మెరుగుపర్చుకోవాలని లేకుంటే చర్యలు తీవ్రంగా ఉంటాయని ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి చింతాడ సన్యాసిరావు, వీఆర్వో రంగస్వామి తదితరులు పాల్గొన్నారు.

గ్రిగ్స్ క్రీడల్లో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు ప్రధానం

విశాలాంధ్ర - కొత్తూరు:మండలం లో ఎమ్మెల్యే మామిడి గోవిందరావు చేతుల మీదుగా గ్రిగ్స్ క్రీడలను ప్రారంభ సంగతి తెలిసిందే . వాలీబాల్, బాడ్మింటన్, కోకో వంటి వివిధ క్రీడల్లో గెలుపొందిన కొరసవాడ, చాపర, అవలింగి మొదలగు పాఠశాల క్రీడాకారులకు వైస్ ఎంపీపీ లోతు గెడ్డ తులసి వరప్రసాద్‌రావు బహుమతులు అందజేశారు. ప్రధానోపాధ్యాయులు ఆహ్వానం మేరకు లోతుగెడ్డ తులసీ వరప్రసాద్‌రావు గెలుపొందిన క్రీడాకారులుకు బహుమతులు మరియు మెమోంటాం లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయన తో పాటు లోతుగెడ్డ లక్ష్మీ నారాయణ నాయుడు,పడాల వెంకట క్రిష్ణ ,కనపాకల నారాయణ మాస్టర్ మొదలగు వారు ఉన్నారు.

స్థల పరిశీలన చేసిన తహసీల్దార్

విశాలాంధ్ర-సంతబొమ్మాళి: సంతబొమ్మాళి మండలంలోని కొల్లిపాడు పంచాయతీ సుగ్గువానిపేట గ్రామంలో ఇళ్ల పట్టాలు మంజూరు కోసం ప్రభుత్వ స్థలాన్ని తహసీల్దార్ హేమసుందరరావు గురువారం పరిశీలించారు. ఈ పంచాయతీ నుండి ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని దరఖాస్తులు రావడంతో తహసీల్దార్ స్పందించారు. స్థలాన్ని పరిశీలించి సర్వేనెంబర్, ఎంత విస్తీర్ణం, ఏ పరిధిలో ఉందో వివరాలను తెలుసుకున్నారు.